

రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై నిత్యాన్నదానానికి విజయవాడ మాజీ డెప్యూటీ మేయర్ చెల్లారావు మనవడు జయిన్ పేరిట తల్లిదండ్రులు గీత, రెహ్మాన్ రూ.లక్ష విరాళం అందజేశారు.



భక్తిశ్రద్ధలతో..

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆది దంపతులకు నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయ దాతలు పాల్గొన్నారు. -IIలో▸



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 516.60 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది.

బెంగాలీ నాటుకు భలే క్రేజ్

- 70 శాతం బెంగాలీ, ఒడిశా కూలీలతో నాట్లు
- ఎకరాకు తగ్గుతున్న రూ.3 వేలు ఖర్చు
- దివిసీమలో 2వేలకు పైగా బెంగాలీ నిల్వ కూలీలు
- వరి పిలకలు బాగా వృద్ధి
- తగ్గుతున్న చీడపీడలు

అవనిగడ్డ: దివిసీమలో బెంగాలీ నాటు పట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారు. కూలీల కొరత, ఖర్చులు తగ్గడం, చీడపీడలు తక్కువగా ఆశించడం, దిగుబడులు పెరుగుతుండటంతో రైతులు బెంగాలీ కూలీల వైపు మొగ్గు చూపుతున్నారు.

70 శాతం బెంగాలీ నాట్లే

అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 1.03 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది వరిసాగు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లో వరినాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలంలో ఇప్పుడే వరినాట్లు ఊపందుకున్నాయి. గతంతో పోలిస్తే స్థానిక కూలీలు చాలా వరకూ వ్యవసాయ పనులు మానేయడం, ఉన్నవారిని బతిమలాడే పరిస్థితులు ఉన్నాయి. దీంతో దివిసీమ రైతులు బెంగాలీ కూలీల వైపు మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది 60 శాతానికి పైగా బెంగాలీ కూలీల ద్వారానే వరి నాట్లు జరిగాయి. ఈ ఏడాది 70 నుంచి 80 శాతం వీరి ద్వారానే నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.



పిట్టల్లంకలో నారు లాగుతున్న బెంగాలీ కూలీలు

తగ్గుతున్న ఖర్చు.. పెరుగుతున్న దిగుబడి..

సాధారణ కూలీలు ఎకరం పొలంలో నాటు వేయాలంటే 20 నుంచి 30 కిలోల విత్తనాలతో నారుమడి పోయాలి. బెంగాలీ కూలీలతో నాటు వేయిస్తే అదే నారుమడి నాలుగు ఎకరాలకు సరిపోతుంది.

దీంతో పాటు బెంగాలీ కూలీలు లైన్ వరుసలతో నాటు వేయడం, రెండు మూడు పిలకలను నాటడం, భూమిలోపల రెండు అంగుళాల లోతులో నాట్లు వేయడంతో పిలకలు బాగా పెరిగి దుబ్బు బాగా చేస్తుంది. వరుస సాలు నాటు వల్ల మొక్కల మధ్య ఖాళీగా ఉండి గాలి బాగా వీయడంతో చీడపీడలు తక్కువగా ఆశిస్తాయి. దీంతో సాధారణ నాటు కంటే 3 నుంచి 5 బస్తాల దిగుబడి పెరుగుతుంది. స్థానిక కూలీలతో నాటు వేయాలంటే నారు లాగడానికి వేరే మగ కూలీలు, నాటు వేయడానికి ఆడ కూలీలను వేరుగా పిలవాల్సి వస్తుంది. స్థానికులతో నాటు వేయించాలంటే ఎకరం నారు లాగడానికి రూ.2వేలు. నాటు వేయడానికి రూ.3 నుంచి 4వేలు తీసుకుంటున్నారు. బెంగాలీ కూలీలు అయితే నారులాగి నాటు వేయడానికి రూ.4,200 తీసుకుంటున్నారు. దివిసీమలో సుమారు 2 వేల మందిపైగా బెంగాలీ నిల్వ కూలీలు ఉంటున్నారు.



నాట్లు వేస్తున్న బెంగాలీ కూలీలు

నాలుగేళ్ల నుంచి బెంగాలీ నాటు వేయిస్తున్నాను



స్థానిక కూలీలు పనికి పిలవడానికి ఒకటికి పదిసార్లు వారి చుట్టూ తిరగాల్సి వస్తుంది. అనుకున్న సమయానికి రారు. నారు లాగడానికి మగవారిని వేరుగా, నాటు వేయడానికి ఆడవారిని వేరేగా పిలవాల్సి వస్తుంది. డబ్బులు ఎక్కువ అవుతున్నాయి. ఈ బాధలన్నీ పడలేక నాలుగేళ్ల నుంచి బెంగాలీ కూలీలతో నాటు వేయిస్తున్నాను.

-భావిశెట్టి వెంకట నాంచారయ్య(బాబు), భావిశెట్టివారిపాలెం

తెగుళ్లు తక్కువ.. దిగుబడి ఎక్కువ..



బెంగాలీ నాట్లు ఎడమెడంగా దారుల్లా వేయడంతో తెగుళ్లు, దోమ పోటు తక్కువగా ఉంటుంది. పిలకలు బాగా పెరిగి, దుబ్బు బాగా చేస్తాయి. కూలీల ఖర్చులు, పురుగు మందు పిచికారీ ఖర్చులు తగ్గుతాయి. బెంగాలీ కూలీలతో నాటు వేసిన వరిపొలం దుబ్బు బాగా చేసి దిగుబడి ఎక్కువగా వస్తుంది.

-పోలాబత్తిన వెంకటేశ్వరరావు, పిట్టల్లంక

న్యూస్‌రీల్

దుర్గమ్మ సన్నిధిలో దేవదాయ శాఖ కమిషనర్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శుక్రవారం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోటేశ్వరరావు.. కమిషనర్ సత్యనారాయణకు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, కేసరి నాగమణి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధిద్దాం



లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో అమలవుతున్న జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె శుక్రవారం కార్యాలయంలో ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్ జూమ్ సమావేశంలో పేర్కొన్న అంశాలను వారికి వివరించారు. ప్రతి కార్యక్రమం ప్రగతి సాధించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ–ఆశ యాప్, వెక్టార్–హైజీన్ యాప్, ఎన్‌సీడీ–సీడీ, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ నమోదు సంఖ్య, మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమ అమలు, ముఖ ఆధారిత హాజరు నమోదు, క్షయ నియంత్రణ అమలు, ఎనీమియా, కంటి వెలుగు కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారి డాక్టర్ జె.ఉషారాణి, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అమృత, డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, ఆర్‌బీఎస్‌కే అధికారి డాక్టర్ మాధవి, మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, డీపీఎంఓ డాక్టర్ నవీన్, క్షయ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సౌత్ డివిజన్ పోలీసులు



భవానీపురం(విజయవాడపశ్చిమ): అనారోగ్యంతో ఉన్న సహచర కానిస్టేబుల్ కుమారుడికి చికిత్స చేయించడంలో ఎన్టీఆర్ జిల్లా సౌత్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మానవత్వం చాటుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ విభాగంలోని ఏఆర్ కానిస్టేబుల్ 2632 డీ రాజ్‌కుమార్ కుమారుడు భరద్వాజ్ కొంత కాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. అతను చెన్నైలోని రేలా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని చికిత్స ఖర్చుతో కూడుకున్నది. ఇప్పటి వరకు తన కుమారుడి ఆరోగ్యం మెరుగుపరిచేందుకు రాజ్‌కుమార్ చాలా ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టాడు. కుమారుడి ఆరోగ్యం కోసం అతను చేస్తున్న ప్రయత్నాన్ని గమనించిన సౌత్ డివిజన్ ఏసీపీ డాక్టర్ రవికిరణ్, పోలీస్ అధికారులు, వారి సిబ్బంది కలిసి మానవతా దృక్పథంతో రూ.3,25,000 నగదును సేకరించి శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ టీకే రాణా ఆదేశాల మేరకు రూరల్ డీసీపీ అజిత వేజండ్ల, సౌత్ జోన్ ఏసీపీ డాక్టర్ రవికిరణ్ చేతుల మీదుగా రాజ్‌కుమార్‌కు చెక్కును అందచేశారు. తనకు సాయం చేసిన ప్రతి ఒక్కరికి ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

26,410 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 23,882 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 26,410 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,500 నుంచి 23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి 25,000 వరకు లభించింది.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే విష్ణు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఒక పార్టీ అధ్యక్షుడై ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎలా గౌరవం ఇవ్వాలో తెలియకపోవడం సిగ్గుచేటని, పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నగరంలోని 60వ డివిజన్ వాంబేకాలనీలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవీయ కోణంలో ప్రతి ఒక్కరికి మేలు చేకూర్చేలా అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అటువంటి వ్యక్తిని వీరప్పన్‌తో పోల్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఓడించిన ప్రజలపై కక్షసాధించేలా చంద్రబాబు, పవన్ పర్యటనలు సాగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు కీర్తిస్తుంటే మన రాష్ట్రంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతూ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే వారు చేసిన వ్యాఖ్యలు వాస్తవాలైతే సింహాద్రి అప్పన్నపై ప్రమాణం చేసి ఉత్తరాంధ్రలో పర్యటించాలని సవాల్ విసిరారు.

బ్రాహ్మణులంటే సీఎంకు అపార గౌరవం..

బ్రాహ్మణులంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అపార గౌరవమని విష్ణు చెప్పారు. సనాతన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ఈ ప్రభుత్వంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మ ప్రచార పరిషత్‌ను ఏర్పాటు చేశారన్నారు. భీమవరం గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయ ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరుపట్ల బ్రాహ్మణులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సనాతన ధర్మంపై కనీస అవగాహన, గౌరవం లేని పవన్‌కల్యాణ్ తన రాజకీయ లబ్ధి కోసం బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు. బ్రాహ్మణ సోదరులంతా ప్రతిపక్షాలు చేస్తున్న మాయలో పడొద్దని, అర్చకులకు ఎటువంటి అన్యాయం జరిగినా ఈ ప్రభుత్వం ఊరుకోదన్నారు.

లాహిరి లాహిరి 'లాంచీలో'..

- కృష్ణానదిలో లాంచీ ప్రయాణం ప్రారంభం
- రాయపూడి, ఫెర్రీకి కొత్తగా రెండు లాంచీలకు అనుమతి

రాయపూడి(తాడికొండ): కృష్ణానదిలో మూడున్నరేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ప్రభుత్వం వసతులతో కూడిన లాంచీ ప్రయాణానికి అనుమతులు మంజూరు చేసింది. పాపికొండల యాత్రకు వెళ్లిన బోటు గోదావరి నదిలో తిరగబడడంతో అప్పట్లో రాష్ట్రంలో పడవ ప్రయాణాలను ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా రాయపూడి రేవు మూతపడింది. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు రెండు లాంచీల రాకపోకలకు అనుమతి ఇవ్వడంతో లైఫ్ జాకెట్లు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఇతర పూర్తి వసతులతో కూడిన ప్రయాణం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. రాయపూడి రేవు నుంచి కృష్ణా జిల్లాకు వెళ్లేందుకు 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుండటంతో ద్విచక్ర వాహనదారులూ లాంచీ ప్రయాణానికి ప్రాధాన్యం ఇస్తారు. టికెట్ ధరను ఒక్కొక్కరికి రూ.50ని లాంచీల నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనానికి రూ.50 వసూలు చేస్తున్నారు.



రాయపూడి వద్ద కృష్ణానదిలో లాంచీ ప్రయాణం

మహిళా పక్షపాతి జగనన్న

- అవనిగడ్డలో 'వైఎస్సార్ సున్నా వడ్డీ' కార్యక్రమం
- జిల్లాలో 35,752 గ్రూపులకు రూ.46.02 కోట్ల సున్నావడ్డీ
- మంత్రి ఆర్‌కే రోజా

అవనిగడ్డ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన, అభ్యుదయ శాఖ మంత్రి ఆర్‌కే రోజా చెప్పారు. స్థానిక ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథి మంత్రి రోజా మాట్లాడుతూ మా మహిళలు నమ్మితే సీఎం జగన్‌లా అందలం ఎక్కిస్తారని, నమ్మకపోతే చంద్రబాబులా తోలు తీసి పంపిస్తారని చెప్పారు. జగనన్న హయాంలో రాష్ట్రంలో నాలుగో విడత రూ.1,353.76 కోట్లు సున్నావడ్డీ అందివ్వగా, నాలుగేళ్లలో రూ.4,969.05 కోట్లు ఇచ్చినట్లు రోజా చెప్పారు. కృష్ణాలో 35,752 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,77,347 మంది మహిళలకు రూ.46.02 కోట్లు సున్నావడ్డీ ఇవ్వగా, అవనిగడ్డ నియోజకవర్గంలో రూ.7.10 కోట్లు ఇచ్చామన్నారు. ఉత్త పుత్రుడు, దత్తపుత్రుడు, చంద్రబాబు రాష్ట్రాన్ని నాశనం చేయడానికి తిరుగుతున్నారని ప్రజలు వీరి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు పేర్ని నాని, రమేష్‌బాబు

చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు ఇవ్వాల్సిన సున్నా వడ్డీ, పసుపు కుంకుమ అందరికీ ఇవ్వకుండా మోసం చేస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాటిని చెల్లించారని గుర్తు చేశారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ మహిళా ఆర్థిక చేయూతకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు.. పవన్‌కల్యాణ్‌తో కలసి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమ, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ కిశోర్, డీఆర్‌డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, ఆరు మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా, ఎమ్మెల్యేలు పేర్ని, సింహాద్రితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- ఇన్‌స్పైర్ 2023–24 నామినేషన్లు నూరు శాతం పూర్తి చేయాలి
- జిల్లా సైన్స్ అధికారి మైనం హుస్సేన్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నూతన ఆవిష్కరణలు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించాలని, ఇన్‌స్పైర్ 2023–24 విద్యాసంవత్సరానికి నూరు శాతం నామినేషన్లు పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి మైనం హుస్సేన్ ఉపాధ్యాయులను కోరారు. బిషప్ అజరయ్య బాలికల పాఠశాలలో శుక్రవారం డివిజన్ స్థాయి ఇన్‌స్పైర్ అవగాహన కార్యక్రమం జరిగింది. దీనికి ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 90 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌స్పైర్‌కు చక్కటి ప్రాజెక్టులను రూపకల్పన చేసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలల్లోనూ సైన్స్ ల్యాబ్‌లతో విద్యాబోధన చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి ఉపయోగపడేలా ప్రాజెక్టులను రూపకల్పన చేసేలా ఆలోచనలు ఉండాలని వివరించారు. విజయవాడ మండల విద్యాశాఖాధికారులు ఆర్.వెంకటేశ్వరరావు, విజయరామారావు విద్యార్థుల్లో సృజన వెలికి తీసేందుకు ఇన్‌స్పైర్ ప్రోగ్రాం దోహదం పడుతుందన్నారు. అనంతరం ఇన్‌స్పైర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అవగాహన కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పి.నాగేశ్వరరావు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఇన్‌స్పైర్ మనాక్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్, అధికారులు

మహిళా రైతులను జేపీవీలో భాగస్వాములను చేయాలి

జేసీ సంపత్‌కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జగనన్న పాలవెల్లువలో వైఎస్సార్ చేయూత మహిళా పాడి రైతు లబ్ధిదారులను నమోదు చేయాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం జగనన్న పాలవెల్లువపై ఎంపీడీఓలు, డీఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ మహిళా పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న పాలవెల్లువ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పథకాన్ని మరింత సమర్థంగా నిర్వహించి జిల్లాను జగనన్న పాలవెల్లువ పథకంలో అగ్రగామిగా నిలపాలన్నారు. వైఎస్సార్ చేయూత పథకంలో మహిళా పాడి లబ్ధిదారులకు పాడి గేదెలను డీఆర్‌డీఏ ద్వారా మంజూరు చేశామన్నారు. ఆ లబ్ధిదారులను జేపీవీలో భాగస్వాములు చేసేలా వలంటీర్లు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. జిల్లాలో జి.కొండూరు, మైలవరం, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఏ కొండూరు మండలాలలో జగనన్న పాలవెల్లువ పథకం అమలవుతోందన్నారు. ఈ మండలాల్లో 16,476 మంది మహిళా పాడి రైతులు నమోదుచేసుకున్నారని, వీరిలో 6,000 మంది మాత్రం పాలను కేంద్రాల్లో సరఫరా చేస్తున్నారన్నారు. మిగిలిన వారు సరఫరా చేయకపోవడానికి కారణాలను తెలుసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే పరిష్కరించాలన్నారు. జగనన్న పాలవెల్లువ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు 20 లక్షల లీటర్లకు పైగా పాల సేకరణ చేశామన్నారు. కొన్ని మండలాల్లో పాల సేకరణ ఆశించిన స్థాయిలో లేదన్నారు. ఆయా మండలాలపై సంబంధిత ప్రమోటర్స్ దృష్టి పెట్టాలన్నారు. ప్రతి కేంద్రం నుంచి రోజుకు 50 నుంచి 100 లీటర్లు పాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల సేకరణపై ప్రతి వారం సమీక్ష జరిపి, తక్కువ పాల సేకరణ జరిగే కేంద్రాల్లో కారణాలను అన్వేషించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ విద్యాసాగర్, తిరువూరు ఆర్డీవో వైవీ ప్రసన్నలక్ష్మి, జిల్లా సహకార శాఖ అధికారి సీహెచ్ శైలజ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, అమూల్ డైరీ ప్రతినిధి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



వీసీలో మాట్లాడుతున్న జేసీ సంపత్‌కుమార్

పాడి పరిశ్రమతో రైతన్నకు లక్ష్మీకళ

జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి దివాకర్

మోపిదేవి: పెయ్యిదూడల ఉత్పత్తితో రైతన్నకు లక్ష్మీకళ వస్తుందని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎంఎస్‌ఏ దివాకర్ అన్నారు. మోపిదేవిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడంతో పెయ్య దూడలను ఎక్కువ ఉత్పత్తి చేసి పాల దిగుబడి పెంపొందించాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్కటి రూ. 675 విలువైన లింగ నిర్ధారిత వీర్యనాళికలతో రెండు సార్లు కృత్రిమ గర్భధారణ చేయించాలని తెలిపారు. రెండు వీర్యనాళికల ధర రూ. 1,350 కాగా, అందులో రైతు రూ. 500 చెల్లించాలని, మిగిలిన రూ. 850 ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుందని తెలిపారు. పుట్టిన లేగదూడకు 24 గంటల లోపులో జున్నుపాలు అందివ్వాలని, అందులో రోగ నిరోధకశక్తి అధికంగా ఉంటుందని చెప్పారు. కృష్ణా జిల్లాలో జగనన్న పాల వెల్లువ 8 మండలాల్లో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 1962 నంబర్‌తో 7 అంబులెన్స్‌లు ఏర్పాటు చేయగా నియోజకవర్గంలోనే రెండు కేటాయించినట్లు చెప్పారు. 25 మండలాల్లో 59 మంది పశు వైద్యులకు 45 మంది చేస్తున్నారన్నారు.

సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రోజా

అధికారులతో సమీక్షలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి రోజా

అవనిగడ్డ: యాక్షన్ ప్లాన్‌తో సమస్యలు పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్‌కే రోజా చెప్పారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజాబాబు అధ్యక్షతన నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి రోజా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ నాలుగు నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశాలు పూర్తి చేశామని, వీటిలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై యాక్షన్ ప్లాన్ రూపొందించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో మరింత మెజార్టీతో వైఎస్సార్ సీపీ విజయం సాధించేలా ముందుకెళతామన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పలు సమస్యల వివరాలు.

- అవనిగడ్డ – కోడూరు రహదారి నిర్మాణం, నాగాయలంక మండలం ఎదురుమొండి – నాచుగుంట రహదారి నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కలెక్టర్ రాజాబాబుని కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.
- నాచుగుంటలో రెండేళ్లుగా ఆశ వర్కర్ లేరని, ఎదురుమొండి పీహెచ్‌సీకి రహదారి సౌకర్యం లేదని జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని ఆశ వర్కర్ పోస్టు ఇవ్వడానికి రెండేళ్లు ఎందుకని మంజూరు చేసేలా చూడాలన్నారు. వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సమాధానమిచ్చారు.
- ఎదురుమొండి వారధిపై ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రశ్నించగా నెలాఖరుకు టెండర్లు పిలుస్తామని, ఆమోదం అనంతరం పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి అధికారులు సమాధానం ఇచ్చారు.

సమావేశంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జేసీ అపరాజితసింగ్, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో కిశోర్, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యువ ఓటర్లను చేర్పించండి

– కృష్ణా కలెక్టర్ రాజాబాబు



చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో యువతను ఓటర్లుగా చేర్పించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన క్షేత్రస్థాయి, జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా సవరణ, భూముల రీ–సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులపై ప్రత్యేక దృష్టి సారించి వారు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో మాట్లాడి ఓటరుగా నమోదయ్యేలా వారిని చైతన్య పరచాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ముగింపు గడువు సమీపిస్తున్నందున ప్రత్యేక శ్రద్ధ చూపి ఇంటింటి పరిశీలన కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని 62 గ్రామాల్లో రెండోదశ రీ–సర్వే కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. ఈ నెలాఖరులోగా రీ–సర్వే పూర్తి చేయాలన్నారు. బందరు, ఉయ్యూరు డివిజన్లలో సరిహద్దు రాళ్లు వచ్చినప్పటికీ వాటిని ఏర్పాటు చేయటంలో సరైన పురోగతి లేదన్నారు. అలసత్వం చూపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వారం రోజుల్లో సరిహద్దు రాళ్లు ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

భర్తే కాలయముడు

- వీడిన డాక్టర్ రాధ హత్య కేసు మిస్టరీ
- అదును కోసం చూసి పథకం ప్రకారమే ఘాతుకం
- నమ్మకస్తుడైన డ్రైవర్ సాయం
- కుటుంబ కలహాలు, ఆర్థిక వివాదాలే ఘటనకు కారణం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ జాషువా



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ పి.జాషువా, పక్కన ఏఎస్పీ హరిబాబు, డీఎస్పీ మాధవరెడ్డి.



మృతురాలు డాక్టర్ రాధ (ఫైల్)

కోనేరుసెంటర్: జిల్లాలో సంచలనం రేపిన డాక్టర్ మాచర్ల రాధ (59) హత్య కేసులో మిస్టరీ వీడింది. కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడని పోలీసులు తేల్చి చెప్పారు. రాధను హతమార్చటంలో నిందితుడు కారు డ్రైవర్ సహాయం పొందినట్లు నిర్ధారించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక వివాదాలే హత్యకు గల కారణాలుగా నిర్ధరించారు. జిల్లా ఎస్పీ పి.జాషువా శుక్రవారం తన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

మూడు నెలల ముందే పథక రచన..

డాక్టర్ లోక్‌నాథ్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ రాధ భార్యభర్తలు. మచిలీపట్నం జవ్వారుపేటలో శ్రీ వెంకటేశ్వర తల్లిపిల్లల ఆసుపత్రి నడుపుతున్నారు. రాధ కొంత కాలంగా ప్రాక్టీస్ ఆపేసింది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరిరువురూ వివాహితులే. కుమారుడికి ఇటీవలే వివాహం కావటంతో గత నెలలో అత్తారింటికి వెళ్లాడు. ఇదిలా ఉండగా లోక్‌నాథ్, రాధల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. వ్యక్తిగత కలహాలతో పాటు ఆర్థికపరమైన విషయాల్లోనూ మనస్పర్థలు ఉన్నాయి. విబేధాలు తారస్థాయికి చేరుకోవటంతో ఉమామహేశ్వరరావు భార్యను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. అందుకు పథకం రచించి సమయం కోసం వేచి చూస్తున్నాడు. తన వద్ద సుమారు 15 ఏళ్లుగా నమ్మకంగా పని చేస్తున్న కారు డ్రైవర్ స్ఫూర్తి జానార్దన్ అలియాస్ మధును ఈ పనిలో సహాయం కోరాడు. సహకరిస్తే 30 లక్షల నగదుతో పాటు రాధ సంబంధించిన బంగారం మొత్తం ఇచ్చి జీవితంలో స్థిరపడేందుకు సహాయం చేస్తానని భరోసా ఇచ్చాడు. ఇందుకు మధు ఒప్పుకున్నాడు. ముందుగానే వేసుకున్న పథకాన్ని అమలు చేసేందుకు మూడు నెలల ముందుగానే సీసీ కెమెరాలను ఉపయోగంలో లేకుండా చేశారు.

ఆభరణాలు తీసి.. సీలింగ్‌లో దాచి..

అదును కోసం చూస్తున్న ఉమామహేశ్వరరావు కొడుకు అత్తగారింటికి వెళ్లటంతో డ్రైవర్‌తో చర్చలు జరిపాడు. ఆక్సిజన్ సిలిండర్‌లు బిగించేందుకు ఉపయోగించే రెంచీని ఆయుధంగా ఎంచుకున్నారు. గత నెల 25వ తేదీ మధ్యాహ్నం డాక్టర్ లోక్‌నాథ్ రెంచీని మధుకు అందజేశాడు. సాయంత్రం రెండో అంతస్తులో అనుమానం కలుగకుండా నక్కి ఉండమని చెప్పాడు. అతడు డాక్టర్ చెప్పిన విధంగా చేశాడు. అదును చూసుకుని ఉమామహేశ్వరావు, మధు ఇద్దరూ రాధపై ఒక్కసారిగా దాడి చేశారు. మధు ఆమెను బలంగా పట్టుకోగా భర్త ఆమె తలపై రెంచీతో బలమైన దెబ్బలు కొట్టాడు. తీవ్ర రక్తస్రావం అయిన రాధ స్పృహ కోల్పోయింది. మృతి చెందిందీ లేనిదీ నిర్ధారించుకునేందుకు మరలా రెంచీతో బలంగా ఆమె తలపై కొట్టారు. మృతి చెందినట్లు నిర్ధారించుకున్న అనంతరం ఉమామహేశ్వరరావు ఇంటి వెనుక వైపు నుంచి కింది ఫ్లోర్‌లోని క్లినిక్‌లో వెళ్లిపోయాడు. మధు ఆమె ఒంటిపై ఆభరణాలు ఒలిచి సీలింగ్‌లో దాచాడు. పోలీసులకు ఆధారాలు చిక్కకుండా ఉండేందుకు డాక్టర్ సలహా మేరకు కారం తెచ్చి మృతురాలి ఒంటిపై చల్లాడు. గదిలో అక్కడక్కడా కారం చల్లటంతో పాటు రెంచీని ఇంటి వెనుకభాగంలో దాచి పెట్టాడు. అదే రోజు రాత్రి 10.30 సమయంలో డాక్టర్ ఉమామహేశ్వరావు ఏం ఎరుగనట్టు పోలీసులకు ఫోన్ చేసి తన భార్యను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారంటూ సమాచారం ఇచ్చాడు.

ఆభరణాలు స్వాధీనం..

రాధ హత్య సమాచారం అందుకున్న బందరు డీఎస్పీ మాధవరెడ్డి, సంబంధిత ఏరియా సీఐ ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భర్త నుంచి వివరాలు తీసుకున్నారు. అతని ఫిర్యాదుపై ఇనగుదురుపేట పోలీస్‌స్టేషన్‌లో హత్య కింద కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులకు ఎటువంటి ఆధారాలు చిక్కకపోవటంతో ఎస్పీ ఆదేశాల మేరకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి రాధను హత్య చేసింది ఆమె భర్తేనని నిర్ధారించారు. అతడికి డ్రైవర్ సహకరించినట్లు నిర్ణయానికి వచ్చారు. ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసింది తామేనని అంగీకరించారు. హత్యకు ఉపయోగించిన రెంచీతో పాటు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసును ఛేదించటంలో ప్రతిభ కనబరచిన బందరు డీఎస్పీ మాధవరెడ్డిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. దర్యాప్తును సమర్ధవంతంగా నిర్వర్తించి హంతకులను అదుపులోకి తీసుకున్న సిబ్బందికి రివార్డులు ప్రకటించేందుకు రాష్ట్ర డీజీపీకి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ హరిబాబు, డీఎస్పీ మాధవరెడ్డి, సీఐలు ఉమామహేశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందాల పోటీల్లో ప్రథమం పుంగనూరు పెయ్యిదూడ



విజేతలకు బహుమతులు అందిస్తున్న డీఎల్‌హెచ్‌ఓ డాక్టర్ దివాకర్, సర్పంచ్ మేరీరాణి



అందాల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన పుంగనూరు ఆవుదూడ

మోపిదేవి: రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్థక శాఖ ద్వారా పెయ్యి దూడల అందాల పోటీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా పశుసంవర్థక శాఖాధికారి డాక్టర్ ఎంఎస్‌ఏ దివాకర్ తెలిపారు. మండల కేంద్రం మోపిదేవిలో వెటర్నరీ వైద్యశాల వద్ద పెయ్యి దూడల అందాల పోటీలను సర్పంచ్ నందిగం మేరీరాణి శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దివాకర్ మాట్లాడుతూ రైతులను ప్రోత్సహించి పాడి పరిశ్రమ అభివృద్ధికి గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో సంవత్సరం లోపు లేగ దూడల అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో తొలిసారిగా మోపిదేవిలో ఈ పోటీలు నిర్వహించామని చెప్పారు. మానవాళికి 108 వలే పశువులకు కూడా ప్రభుత్వం 1962 నంబర్‌తో అంబులెన్స్ ఏర్పాటు చేసిందన్నారు. పశువులు లేవలేని పరిస్థితుల్లో ఈ నెంబర్‌కు కాల్ చేస్తే వైద్య బృందం అక్కడకు చేరుకుని వైద్యసేవలు అందిస్తారని, అవసరమైతే అదేవ్యాన్‌లో వైద్యశాలకు తరలించి పూర్తి స్థాయిలో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ అంబులెన్స్‌లో నియోజకవర్గంలో రెండు అవనిగడ్డ, చల్లపల్లికి కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం అందాల పోటీల్లో పాల్గొన్న 30 లేగ దూడల్లో ప్రథమ బహుమతి కె. కొత్తపాలెంకు చెందిన మత్తి నాగేశ్వరావు(నాని)కు చెందిన పుంగనూరు ఆవు దూడకు, రెండవ స్థానంలె స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వారస్వామి దేవస్థానంకు చెందిన ఒంగోలు జాతి దూడ, మూడవ స్థానంలో మోపిదేవికి చెందిన పెద్దిబోయిన వెంకటేశ్వరావుకు చెందిన ముర్రా జాతి దూడలు బహుమతులు పొందినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.నందకిషోర్ తెలిపారు. పోటీల్లో పాల్గొన్న రైతులకు కూడా చిరుకానుకలు అందించినట్లు వివరించారు. ఉప సంచాలకులు జె.వి.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గన్నవరం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు బి.సాంబశివరావు, పాలకేంద్రం అధ్యక్షుడు బి.ప్రసాద్, జి.శ్రీహరి, పలువురు రైతులు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో పెయింట్ కార్మికుడు మృతి

పాయకాపురం(విజయవాడరూరల్): అనుమానాస్పద స్థితిలో పెయింట్ కార్మికుడు మృతి చెందిన ఘటన విజయవాడ వాంబే కాలనీలో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాంబేకాలనీ జి బ్లాకులో నివాసం ఉండే భీమిశెట్టి పాపారావు(55) పెయింటింగ్ పనులకు వెళ్తూ ఉంటాడు. అతని తల్లిదండ్రులు శాంతినగర్‌లో నివాసం ఉంటారు. పాపారావు పనికి వెళ్లొచ్చాక రోజూ వాంబే కాలనీలోకి వచ్చి భోజనాలయ్యాక శాంతినగర్ వెళ్లి నిద్రిస్తుంటాడు. తిరిగి ఉదయం వాంబే కాలనీలోని ఇంటికి వస్తాడు. రోజులాగే గురువారం పనికి వెళ్లిన పాపారావు సాయంత్రం ఇంటికి రాలేదు. శుక్రవారం ఉదయం శాంతినగర్లోని తల్లి ఇంటిపై విగత జీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. సమాచారం అందుకున్న పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సవరణ

3-08-2023 తేదిన ప్రచురించబడిన ప్రకటనకు సవరణగా 21-08-2023 అనగా సోమవారం ఉ. 11 గంటలకు ఎనికేపాడు, శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం సంపూర్ణ హక్కు భుక్తము గల భూమి ఆర్.ఎస్.నెం. 186లోని దక్షిణం వైపు గల 5 బిట్లు **టెండరు కమ్ బహిరంగ వేలంపాట** సదరు స్వామి వారి **దేవస్థానం నుండి శ్రీ సహాయ కమీషనర్ వారి కార్యాలయం**, గవర్నరుపేట, ఎన్.టి.ఆర్. జిల్లాకు మార్చబడమైనది అని గమనించగలరు.

పి. లోకేశ్వరి, కార్యనిర్వహణాధికారి
సెల్: 97036 44999

పింగళి స్ఫూర్తితో ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరేద్దాం

- నా మట్టి నా దేశం కార్యక్రమంలో మంత్రి రోజా
- వీరజవానుల కుటుంబాలకు సత్కారం



అమర జవాను తల్లిదండ్రులను సత్కరిస్తున్న మంత్రి రోజా, కలెక్టర్, ఎమ్మెల్యేలు

అవనిగడ్డ: దివిసీమ ముద్దుబిడ్డ జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫూర్తితో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని మంత్రి ఆర్‌కె రోజా పిలుపు నిచ్చారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నా మట్టి – నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు. తొలుత మైదానంలో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మట్టిని చేబూని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన పలువురు వీరజవానుల కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), సింహాద్రి రమేష్‌బాబు, కైలే అనిల్‌కుమార్, ఆర్డీవో కిశోర్, డీఈవో తాహెరా సుల్తానా, జెడ్పీ సీఈవో జ్యోతిబసు పాల్గొన్నారు.

రూ. 50 లక్షల నగదు పట్టివేత

- హైదరాబాద్ నుంచి కారులో విజయవాడ తరలింపు
- కీసర టోల్ ప్లాజా వద్ద పట్టుకున్న పోలీసులు

కంచికచర్ల: ఎటువంటి బిల్లులు, రశీదులు లేకుండా కారులో తీసుకెళ్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకునన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన సమాచారం మేరకు.. హైదరాబాద్ నుంచి విజయవాడకు టీఎస్ 08 హెచ్‌సీ 4579 కారులో డ్రైవర్ రూ.50 లక్షల నగదును తీసుకెళ్తున్నాడు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర స్వర్ణటోల్ ప్లాజా వద్ద నందిగామ రూరల్ సర్కిల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ పట్టుకున్నారు. పట్టుబడిన నగదుకు ఎటువంటి బిల్లులు, రశీదులు లేవని తెలిసింది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఫార్మా కంపెనీ యజమాని కె.కవిత విజయవాడలోని ఫార్మా కంపెనీ ప్రతినిధి కె.వి.కృష్ణారావుకు నగదు పంపిస్తున్నట్లు పోలీసులకు డ్రైవర్ తెలిపాడు. నగదుకు బిల్లులు లేకపోవటంతో స్వాధీనం చేసుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నగదు పట్టుకున్న వారిలో ఎస్ఐ పీఎంఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నేడు ప్రత్యేక ప్రసంగాలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లొమో కోర్సు ఇన్ జర్నలిజం ఆన్‌లైన్ కోర్సులో భాగంగా నేడు శనివారం వర్చువల్ విధానంలో ప్రత్యేక ప్రసంగాల ఏర్పాటు చేశామని మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సమాజంలో ప్రభుత్వ మాధ్యమాల పాత్ర అనే అంశంపై విజయవాడ దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డాక్టర్ జి.కొండలరావు హాజరై మాట్లాడతారని పేర్కొన్నారు. 9 నుంచి 10 గంటల వరకు ఎస్వీ యూనివర్శిటీ మాజీ రెక్టార్ ప్రొఫెసర్ వి.శ్రీకాంత్‌రెడ్డి హాజరై పని ఒత్తిడిని అధిగమించడం ఎలా అనే అంశంపై మాట్లాడతారని వివరించారు. డిప్లొమో కోర్సు ఇన్ జర్నలిజం చేస్తున్న వారితో పాటుగా రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు కూడా ఈ ఆన్‌లైన్ ప్రసంగాలను జూమ్ ఐడీ 815 9892 6979, పాస్‌వర్డ్–12345 ద్వారా హాజరు కావచ్చన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆది దంపతులకు నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయ దాతలు పాల్గొన్నారు. తెల్లవారు జామున ఖడ్గమాలార్చన, ఉదయం లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, చండీహోమం, శాంతి కళ్యాణంతో పాటు హోమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి పెరిగిన రద్దీ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. రూ. 500 అంతరాలయ దర్శనంలో భక్తుల రద్దీ కొంత తగ్గడంతో ఇతర క్యూలైన్‌లో ఉన్న భక్తులు ఖాళీ అయిన క్యూలైన్‌లోకి అనుమతించారు. దేవస్థానానికి అవసరమైన బ్యారికేడ్లను దాతలు దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్స్ తయారు చేయించి శుక్రవారం ఛైర్మన్ రాంబాబు చేతుల మీదగా అందించారు. కార్యక్రమంలో ఎఈవో చంద్రశేఖర్, ఎస్ఆర్ మీడియా ఎండీ. సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికవరీ అధికారి కార్యాలయము - II, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్ ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము,

31-31-21, నారాయణ భవనం, సాయిబాబాలి వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020
టెలి ఫోన్ నెం. : 0891-2957045 ఈ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

ముందస్తు అమ్మకం ప్రకటన మరియు ఈ-వేలం అమ్మకం ప్రకటన

(ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూలులో రూల్ 52(2) క్రింద)

ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ.నెం.155/2008

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఈ-ఆంధ్రా బ్యాంక్), ఎర్నాకులం శాఖ, కేరళ మరియు మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల మధ్య రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, కేరళ మరియు లక్షద్వీప్ వారిచే **ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ నెం.155/2008లో** రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడినది మరియు నిర్వహణ కొరకు దిగువ సంతకందారుకు దానిని పంపడం జరిగినది.

2. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన **రూ.1,32,21,227.37 పై. (అక్షరాల ఒక కోటి ముప్పై రెండు లక్షల ఇరవై ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.62/2009లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్,** 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.1**
   2. **జి.పద్మావతి,** భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.2**
   3. **జి.భాస్కర్ నారాయన్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.3**
   4. **జి.చంద్ర కిరణ్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.4**
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.5**
   6. **చేగు కనకమహాలక్ష్మి,** భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.6**
3. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన **రూ.1,08,74,282/-లు (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.99/2012లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్,** 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.1**
   2. **జి.పద్మావతి,** భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.2**
   3. **జి.భాస్కర్ నారాయన్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.3**
   4. **జి.చంద్ర కిరణ్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.4**
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మూరాదు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.5**
   6. **చేగు కనకమహాలక్ష్మి,** భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... **సర్టిఫికెట్ హోల్డర్ నెం.6**
4. ఆర్.పి.నెం.62/2009లో బకాయి మొత్తం తేది.13.08.2004 నాటికి రూ.1,34,47,250.37 పై (తేది.13.08.2004 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు ఆర్.పి.నెం.99/2012లో బకాయి మొత్తం తేది.06.07.2023 నాటికి రూ.2,59,41,143.81 పై (తేది.06.07.2023 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు రికవరీ ప్రొసీడింగ్స్‌లో జరిగే / చేయవలసిన ఖర్చులు.
5. కాబట్టి, సర్వీస్ ప్రొవైడర్ యొక్క **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ సేల్"ని స్వీకరించడం ద్వారా రికవరీ సర్టిఫికెట్ సంతృప్తికరంగా ఇక్కడ పేర్కొన్న సర్టిఫికెట్ రుణగ్రస్తుల షెడ్యూల్ ఆస్తుల విక్రయానికి దిగువ సంతకం ఆర్డర్ చేయబడింది. వేలం తేదీ, బిడ్ ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి వస్తువు/ఆస్తి షెడ్యూల్‌పై ఇక్కడ పేర్కొనబడ్డాయి:

బిడ్స్ సమర్పించుటకు చివరి తేది: 12.09.2023 (సాయంత్రం 4.00 గంటలకు)
వేలం తేది: 14.09.2023

షెడ్యూల్ & ఐటమ్ నెం.	ఆస్తి విస్తీర్ణము	రిజర్వు ధర (రూపాయలలో)	ధరావత్తు (రూపాయలలో)	బిడ్ పెంపుదల మొత్తము	వేలము సమయము
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.1	ఎ.15.86 సెంట్లు వ్యవసాయ భూమి	1,20,00,000/-	12,00,000/-	1,00,000/-	ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.2	ఎ.3.15 సెంట్లు వ్యవసాయ భూమి	30,00,000/-	3,00,000/-	25,000/-	
షెడ్యూల్-బి	ఎ.10.43 సెంట్లు వ్యవసాయ భూమి	1,14,00,000/-	11,40,000/-	1,00,000/-	

*వేలం సమయం - ప్రతి ఒక్కటి 5 నిమిషాల ఆటో పొడిగింపు నిబంధనతో అంటే ఇ-వేలం ముగింపు సమయం ఒక్కొక్కటి 5 నిమిషాలు పొడిగించబడుతుంది, వేలం ముగిసే ముందు వేలం వేస్తే.

6. విక్రయంలో, సేవా ప్రదాత యొక్క **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి ప్రజలను ఆహ్వానించారు. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), సంప్రదింపు వ్యక్తి: శ్రీ ప్రవీణ్ కుమార్ థెవార్, సంప్రదింపు నంబర్. 97227 78828, ఇ-మెయిల్ ఐడి: praveen.thevarfiaauctiontiger.net లేదా kerala@auctiontiger.net.
7. ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా పాల్గొనడానికి ఉద్దేశించిన పాల్గొనేవారు/బిడ్‌దారులకు సూచించబడింది మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవలసి ఉంటుంది. సహాయం, విధానం, ఇ-వేలం మొదలైన వాటి గురించి ఆన్‌లైన్ శిక్షణ, వారి బిడ్ ఫారమ్‌లను సమర్పించడం మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలలో పాల్గొనడం.
8. ఉద్దేశించిన పాల్గొనేవారు ధరావత్తు మొత్తాన్ని RTGS/NEFT/Fundsల ద్వారా ఖాతా నెం.012511010000027 క్రెడిట్‌కి జమచేయాలి, ఖాతా పేరు: డిఆర్‌టి అధికారి, బ్యాంక్ & బ్రాంచ్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్), యూనియన్ **MSME** ఫస్ట్ బ్రాంచ్. యర్నాకులం, IFSC కోడ్: **UBIN0801259** మరియు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న చివరి తేదీలో లేదా అంతకు ముందు ఇఎండి, పాన్‌కార్డ్, చిరునామా & ఐడి ప్రూఫ్ యొక్క డిపాజిట్ రుజువుతో అవసరమైన వివరాలతో బిడ్ ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించండి మరియు బిడ్ ఫారమ్ యొక్క హార్డ్ కాపీని కూడా పంపండి. **13.09.2023 సాయంత్రం 4.00** గంటలలోపు చేరుకోవడానికి దిగువ సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించబడిన కాపీలతో పాటు పూరించండి. తపాలా జాప్యాలను పరిగణించబడదు.
9. వేలంలో పాల్గొనాలనుకునేవారు శ్రీ అశోక్ వి నారాయణ్, చీఫ్ మేనేజర్, (సంప్రదించు నెం.9324372641 మరియు ల్యాండ్ లైన్: 0484-2376920), ఈ-మెయిల్: ubin0801259Punionbankofindia.bank లేదా lawernakulameunionbankolindia.bank. రెండు ఆస్తులను తనిఖీ చేయడం, టైటిల్ డీడ్‌ల కాపీలు మరియు తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్‌లను పరిశీలించడం మరియు వేలం విక్రయం కింద ఉన్న ఆస్తి టైటిల్ గురించి సంతృప్తి చెందడం. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డర్‌కు అందజేస్తారు. ఎవరికి అనుకూలంగా అమ్మకానికి ఆమోదం లభిస్తుందో ఆ క్రింద సంతకం చేసినవారు ధృవీకరించబడతారు.

ఆస్తి వివరణ

షెడ్యూలు - ఎ : 2వ ప్రతివాది తనఖా చేసిన మరియు అమ్మకం దస్తావేజు నెం.4099, తేది.25-09-1964 ప్రకారం గల ఆస్తి.

ఐటమ్ నెం.1 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : అమ్మనబ్రోలు, గ్రామం : మోటుపల్లి, పట్టా నెం. : 257, సర్వే నెం.264, విస్తీర్ణం : ఎకరా 15., 86 సెంట్లు.

ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మోటుపల్లి గ్రామం లోని సర్వే నెం.264 మరియు పట్టా నెం.257 క్రింద గల 94 ఎకరము 69 సెంట్లులో 15 ఎకరములు మరియు 86 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.

ఐటమ్ నెం.2 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, గ్రామం : వేటపాం, పట్టా నెం. : 589, సర్వే నెం.243/1, విస్తీర్ణం : ఎకరా 3. 15 సెంట్లు.

ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), చీరాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వేటపాలెం గ్రామం లోని సర్వే నెం.243/1 మరియు పట్టా నెం.589 క్రింద గల 3 ఎకరముల 15 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.

షెడ్యూలు-బి : 5వ ప్రతివాది తనఖా చేసిన మరియు పార్టీషన్ దస్తావేజు నెం.782/1953, తేది.04-09-1953 ప్రకారం గల ఆస్తి. రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, తాలూకా : బాపట్ల, గ్రామం : కొడవలిపాలెం.
సర్వే నెం.290/6 – విస్తీర్ణం : ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బి-విస్తీర్ణం : 0.23 సెంట్లు, సర్వే నెం.290/7-విస్తీర్ణం : ఎ.4.70 సెంట్లు, సర్వే నెం.512/1-విస్తీర్ణం : ఎ.4.30 సెంట్లు

ఆస్తి వివరణ : ఆం.ప్ర. లోని చీరాల తాలూకా లోని కొడవలిపాలెం లోని ఎ.10.43 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట వ్యవసాయ భూమి. (సర్వే నెం.290/6 లోని ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బిఎ.0.23 సెంట్లు, సర్వే నెం.290/7 లోని ఎ.4.70 సెంట్లు మరియు సర్వే నెం.512/1 లోని ఎ.4.30 సెంట్లు)
"బి" షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 లో వివరించిన మరాన్, సౌకర్‌పేట, సబ్ రిజిష్ట్రీ యొక్క పార్టీషన్ డీడ్ నెం. : 782/1953 ప్రకారం 5వ ప్రతివాది యజమాని గా ఉన్నారు.

01 ఆగష్టు, 2023న విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీల్‌తో నాచే స్వయముగా ఇవ్వబడినది.

(బి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు
రికవరీ ఆఫీసర్ - 2, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం